"నేను కోరేది నీకు తెలియడం లేదా"

"తెలుసు. కాని ఆ కోర్కెందుకో తెలియదు"

"నాకు నీ జీవనమంతా కావాలి"

"అడుగున మిగిలిన జీవన మాధుర్యపు పిగ్గు అంతా రత్నమయ పాత్రలో పోసి తాగమని అందియ్యలేరూ ?"

"వెర్రి తీపికి నా తల తిరుగుతున్నది. మృత్యువుకైనా జీవనమిచ్చే భయంకరమయిన ఈ అమృతం నాకు వద్దు. చాలు. దాహమైనపుడల్లా తాగడానికి చల్లని నీళ్లు కావాలి."

"తప్పురోషం దయచేసావు, గుడిశలో శెల్లార్లూ దీపం వెలిగాలంటే ఈ దినించి ఆదిశకు హిమశిఖరాలన్నీ వెలిగిస్తూ పరుగెత్తి అరనిమిషంలో ఆరిపోయ్యే విద్యుల్లత దగ్గరికా వొస్తావు ?"

"ప్రేమ విద్యుల్లతనే కంఠహారంగా వేసుకుంటుంది"

"నీవు గూడ మేఘరథ మెక్కరాదూ !"

"భయంకరమయిన సంచలనంలో నా స్వర్గం లేదు"

"పాపం"

"నీకాంతి నా గృహాన్నలంకరించాలి. నా కలానికి మెరుగుపెట్టాలి. నీ చిరునవ్వు నా హృదయాకాశాన్ని వెన్నెలతో నింపాలి. నీ ప్రేమ దృష్టులు అర్థంలేని నా జీవితానికి రంగులు తెప్పించాలి"

"పువ్వునించి పువ్వు కెగిరే తేనెటీగ కమలమైనా వరే కాంట్లో నివాస మేర్పరచుకుంటుందా!"

"కమలం వాంఛతో వాడిపోతే"

"పువ్వు వృష్టి ఆగిపోతుందా !"

"కమలమో !"

"కమలంలో నివసిస్తే రెక్కలెందుకు ?"

"అందానికి"

"యౌవ్వనాన్ని ప్రేమ కమ్మేశాను, నన్ను యేమిచ్చి కొనుక్కోను ? మిగిలిన కొన ఊపిరి తీసుకో. నాలుగు క్షణాల మోహన ప్రజ్వలితము లయిన నాలుగు నిమిషాలయి మధువ మిగిరిపోతుంది. సరి. ఆకాశ సంచారాని కలవాటుపడి ప్రతి నిమిషము మోహ పారవశ్యాన్ననుభవించిన పక్షి రాత్రిరెక్కలతో నీకు నిద్రపట్టేట్లు విసరగలదా ! వెర్రి ఆశ !"



# చెలం కథ
# కోరిక

[1924 సాహితి—నవంబర్ సంచికలో ముద్రించబడిన కథ—సేకరణ శ్రీ వావిలాల సుబ్బారావు]